# విలువ

–శ్యాం

"అంకుల్"

హాల్లో పేపరు చదువుతున్న నేను తలెత్తి చూశాను. తలుపు దగ్గర సునీల్ నిలబడి ఉన్నాడు. పక్కింటి సారథి గారి చిన్నబ్బాయ్.

"అరే అక్కడే ఉన్నావేం సునీల్, లోపలికి రా.." పిలిచాను.

చేతిలో చిన్న టిఫిన్ బాక్స్ పట్టుకొని వచ్చాడు.

"ఏంటీ... విశేషం?" నవ్వుతూ అడిగాను.

"నా హేపీ బర్త్‌డే అంకుల్" కళ్లను చక్రాల్లా తిప్పుతూ ఉత్సాహంగా అన్నాడు.

"నిజంగా... విష్ యూ హేపి బర్త్‌డే మై బోయ్" షేక్‌హాండ్ ఇచ్చాను.

గర్వంగా ఫీలయ్యాడు. వాడికి ఆరు సంవత్సరాలుంటాయి. ముద్దుగా, బొద్దుగా ఉంటాడు. వేసుకున్న కొత్త బట్టలు తక్కువ ఖరీదువైనా, ఎంతో అందాన్నిచ్చాయి వాడికి. లోపల నుండి కమల, రవి, పాప వచ్చి వాడికి విషెస్‌లు చెప్పారు.

సునీల్‌కి ఏం ఇద్దామా? అని నేను ఆలోచనల్లో పడ్డాను. నెలాఖరు. జేబులో వంద నోటు మాత్రమే ఉంది. ఇంటికి వచ్చిన ఆ పసివాడ్ని ఖాళీ చేతులతో పంపించడం ఇష్టంలేదు. ఏం చేయాలా అని ఆలోచిస్తున్న నాకు చప్పున స్ఫురించింది. ఉదయమే రవి కోసమని నాల్రూపాయల బాల్‌పెన్ కొన్నాను. అదింకా వాడికివ్వలేదు. నా జేబులోనే ఉంది. ఎస్, అది ఇస్తాను అనుకొని గదిలోకి వెళ్లి జేబులోని పెన్ తెచ్చాను.

"వస్తానాంటీ" అని వెళ్లబోతున్న సునీల్‌ని పిలిచి, "బర్త్‌డే బోయ్‌కి ఈ గిఫ్ట్" పెన్ ఇస్తూ అన్నాను.

వాడు సిగ్గుపడిపోతూ "వద్దంకుల్" అన్నాడు.

"ఫర్వాలేదు తీసుకోవోయ్" అని వాడి జేబులో పెట్టాను.

వాడు చాలా సంతోషపడిపోయాడు. ముఖంలో వెలుగు. "థాంక్సంకుల్" మనస్ఫూర్తిగా అని తుర్రుమన్నాడు.

వెంటనే శ్రీమతి అందుకుంది. "ఏంటండీ! మీకు బుద్ధుందా? మన బాబుకని తెచ్చిన పెన్ను వాడికిస్తారా. గత నెలలో వాళ్లక్క పుట్టిన రోజుకి ఇరవై రూపాయలిచ్చారు. వాళ్లు తెచ్చేదేమిటీ.. రెండు రవ్వలడ్లు, రెండు చాక్లెట్లు. పట్టుమని రెండు రూపాయలు విలువ చెయ్యవు అవి."

## నవ్వులు

నవ్వులతో
బాధల బరువులు
దూరమై
బతుకులు
అలకగవుతయ్

## కోడి కూతలేవి?

పట్టణాల్లో / కోడి కూతలేవి?
అన్నీ సైరన్ మోతలే
ప్రపంచ బ్యాంకు
కనుసైగతో
మూతపడుతున్న ఫ్యాక్టరీలు
రోడ్డు మీద పడుతున్న
కార్మికుల ఆర్తనాదాలే
మిన్నంటుతున్నాయి

## బలమున్న బలహీనులం

బలహీన వర్గాలం
బలవంతులకు
బలం, బలగం మాదే
అధికారం మాత్రం వారిదే

## నయం

దొంగలు లేని రాజ్యం
వెదికినా దొరకదు
బందిపోటులు వద్దు
జేబుదొంగలే నయం

## సెగలు

పొగల సిగరెట్లతో
ఎదలో సెగలు

–పత్తి శివప్రసాద్

"అలా అనకు కమలా. వాళ్లకు కలిగింది వాళ్లు ఇస్తారు"

"ఆ... వాళ్లకు కలిగింది వాళ్లు ఇస్తారు. మీకు కలిగింది మీరు ఇవ్వండి" అంది దీర్ఘం తీస్తూ.

"అదేమంత ఖరీదైంది కాదు. నాల్రూపాయలే. అబ్బాయిని ఖాళీ చేతులతో పంపలేక ఆ పెన్ను ఇచ్చాను. ఆ పసివాడు ఎంత సంతోషపడ్డాడో చూశావుగా. ఇప్పుడు బయటకు వెళ్లినప్పుడు రవికి ఇంకో పెన్ కొంటాను సరా.. ఇంక రాద్ధాంతం చెయ్యకు" గట్టిగా అన్నాన్నేను.

దానితో కొంత తగ్గింది.

"అది కాదండీ...! వాళ్లకు నలుగురు పిల్లలు. వాళ్ల పుట్టిన రోజులకి మీరు ఇలా పది, ఇరవై ఇస్తున్నారే. మన ఇద్దరి పిల్లలకు వాళ్లేమి ఇస్తున్నారు. చేతికి ఏ ఐదో, ఆరో రూపాయల బిస్కెట్ పాకెట్ ఇస్తారు. మీకు తెలియదా?" ఉక్రోషంగా అంది.

"ప్రేమ, ఆప్యాయతలకి విలువ కట్టలేము కమలా"

"మీకు చెప్పలేము బాబూ" సణుక్కుంటూ అక్కడ నుండి వెళ్లిపోయింది.

కమల ధోరణే అంత. తనెప్పుడూ లాభాలు, నష్టాలు ఇవే ఆలోచిస్తుంది. ఎదుటివాళ్లు తనకోసం ఎంత ఖర్చుపెట్టారో, అంతే వాళ్లకోసం కేటాయిస్తుంది. డబ్బు విషయంలో ఖచ్చితంగా ఉంటుంది.

బయట సునీల్ అందరికి పెన్ చూపిస్తున్నాడు. వాడి ముఖం ఆనందంతో కళకళలాడిపోతుంది.

అది చూసి సంతృప్తిపడింది నా మనసు.

నా ఆలోచనలన్నీ సారథి చుట్టూ తిరిగాయి. నిజంగా వాడికి వాళ్లమ్మ, నాన్న సరైన పేరే పెట్టారు. సారథి... జీవితమనే బండి నడిపే సారథీ...

పెళ్లయిన ఆరేళ్లకే విధవరాలయి ఇద్దరి పిల్లలతో ఇంటికి చేరిన కల్యాణిని చూసుకొనే బాధ్యత అతనిదే. తండ్రి ముందే చనిపోయాడు. తల్లి, కూతురి దుస్థితి చూసి, మనోవ్యాధితో మంచానపడి, సంవత్సరం పాటు మందులతో పోరు సాగించి చనిపోయింది.

సారథికి ఇద్దరు పిల్లలు. భార్య శాంత. నిజంగా వాడికి తగిన భార్య. భర్త బాధ్యతలను తనూ పంచు కుంది. ఇంట్లో కుట్టుమిషను మీద చుట్టుపక్కల వాళ్ళవి బట్టలు కుడుతూ కొంత సంపాదిస్తుంది.

కల్యాణి కూడా పరిస్థితులను అర్థం చేసుకొని, వదినకి సహాయంగా ఉంటూ, అప్పడాలు, వడియాలు పెడుతుంది. చుట్టుప్రక్కల అందరూ కల్యాణమ్మ అప్ప డాలు అంటే ఎంతో ఇష్టపడతారు. పెళ్లిళ్లకు, పేరంటా లకు ఆర్డరు ఇచ్చి పెట్టించుకుంటారు.

పగలంతా తిరిగి తిరిగి అలసిపోయిన సారథి అదృష్టం ఏమిటంటే తండ్రి కష్టించిన సొంతిల్లు, తనకు సహకరించే భార్య, చెల్లెలు ఉండడమే.

కమల ఎప్పుడూ "ఇంట్లో ముగ్గురు సంపాదిస్తు న్నారు. ఏం తక్కువ" అంటుంది.

కాని మధ్య తరగతి బ్రతుకులలో ఈ సౌఖ్యం సాధ్యంకాదు. నలుగురి పిల్లల బాగోగులు చూడడ మంటే ఆషామాషీ కాదు. సారథి నలుగురి పేరునా ప్రతినెలా ఆర్‌డి కడతాడు. అనవసరంగా ఖర్చుపెట్టడు.

కాని పిల్లల పుట్టిన రోజులు మాత్రం తనకు కలిగినంతలో చేస్తాడు. "పిల్లల చిన్నపాటి సరదా అది" అని అంటాడు. తన సంసారాన్ని గుట్టుగా నెట్టుకొస్తున్న సారథి అంటే నాకు ఎనలేని గౌరవం.

## సాంత్వన...

నీ ముగ్ధమోహన
సౌందర్యం
ముద్ద మందారమై..
గుండె జల్లుమనేలా
గుబాళిస్తున్నది!
మత్తుగా
గమ్మత్తుగా..
నువ్వు సంధించిన
చిలిపి చూపుల విల్లు..
మెల మెల్లన
నా ఎదను గుచ్చుకుంటున్నది!
నీ మధుర స్పర్శతో..
సాంత్వన
పొందాలని ఉన్న నాకు..
మనసారా
మాటాడాలని ఉన్నా..
నా నోట
మాట రాకున్నది!
గుండెల్లో తడి
ఏదో తెలియని
సడి చేస్తున్నది!

–దాస్యం సేనాధిపతి

ఇది జరిగిన నెల రోజుల తర్వాత ఓ సాయంత్రం రవి ఫ్రెండ్స్ హడావిడిగా వచ్చి "అంకుల్.. అంకుల్ రవి, మేము సైకిల్ మీద వస్తుండగా స్లిప్ అయి, కరెంటు పోల్‌కి గుద్దుకున్నాడు. తలకి దెబ్బ తగిలింది. పోస్టుమేన్ అంకుల్ సరిగ్గా ఆ టైంకి వచ్చి హాస్పిటల్‌కి తీసుకువెళ్లారు. మీకు చెప్పమన్నారు" వగర్చుతూ చెప్పారు.

కమల అప్పుడే ఏడుపు మొదలుపెట్టింది. నా పరిస్థితీ అలానే ఉంది. కాని పైకి ధైర్యం చెబుతూ, ఆటోలో ఆస్పత్రికి చేరాం.

సారథి బట్టలకు రక్తం అంటుకొని ఉంది. టెన్షన్‌గా వున్నాడు. మమ్మల్ని చూసి, మాకు ధైర్యం చెబుతున్నాడు. "మరేం కంగారు పడొద్దు భాస్కర్. చిన్న దెబ్బ అంతే.. నుదురుపైన కొద్దిగా చిట్లింది. కుట్లు వేశారు. చేతికి ఫాక్చర్ అయిందేమోనని ఎక్స్‌రే తీస్తున్నారు."

నర్సు వచ్చి మమ్మల్ని పిలిచింది. చేతికి చిన్న ఫాక్చర్ అయింది. కట్టు కట్టాలి. ఈ నైట్‌కి ఇక్కడ ఉం చండి. ఉదయం డాక్టర్ చెకప్ చేశాక ఇంటికి తీసు కెళ్లండి" అని అంది.

"సరే"నని తలూపాను.

## బాల కార్మికుడు

విచ్చుకున్న వెలుగు కిరణాలు
వాడి శ్రమ రెక్కల మీద ఉదయిస్తాయి.
బతుకు పుస్తకాన్ని / బజారు వీధుల్లో తెరచి
అక్షరాల భవిష్యత్తుని
ఎంగిలి గ్లాసులతో కడుగుతాడు. / లేదంటే
రాళ్ళ గమేళాలతో నెత్తిమీద మోస్తాడు!
మీసం మొలవని వాడి వయసుని
చట్ట ఆయుధం పట్టుకుని
యజమాని చుట్టం పెంచేస్తాడు.
చీదరింపుల చెంపదెబ్బలకు
చెంపదెబ్బల కర్కశ హింసకు
తలొగ్గుతాడు వాడు / తల నిమిరేవారు లేక!
రోషం లేని వాడి మనసుకి
దిగమింగుడు నిట్టూర్పు
ఉదాసీనతను నేర్పేస్తుంది.
రాత్రివేళ చంద్రబింబం
వాడి కన్నీటి మబ్బుల్లో దాక్కుంటుంది!

**–పి. లక్ష్మణ్‌రావ్**

ఆ రాత్రి నేను ఆస్పత్రిలో ఉంటానన్నాను. సారథిని, కమలని ఇంటికి వెళ్లమన్నాను.

"సరే భాస్కర్! చెల్లెమ్మని ఇంటి దగ్గర దింపి, నీకు, రవికి కావలసినవి తీసుకొస్తాను" అని చెప్పి కమలను తీసుకుని వెళ్లిపోయాడు.

అన్నట్టుగానే రాత్రి వచ్చి కావలసినవన్నీ సమకూర్చి, చేతిలో ఓ ఐదొందలు ఉంచాడు.

నేను "ఎంత అయింది... ఏమిటి" అని అడిగితే.. "అవన్నీ తర్వాత చూసుకుందాం. నువ్వు టెన్షన్ పడకు. ఉదయం పది గంటలకు వస్తాను. రవిని ఇంటికి తీసుకెళదాం" అని చెప్పి వెళ్లిపోయాడు.

మరుసటి రోజు రవిని ఇంటికి తీసుకొచ్చాం. చుట్టుప్రక్కల వాళ్లు పరామర్శించారు. అందరూ వెళ్లిపోయాక కమల నా దగ్గరకు వచ్చి భోరుమంది.

"ఏమైంది? బాబుకి బాగానే ఉంది భయపడకు" అన్నాను.

"అది కాదండి! నిన్న రాత్రి బాబుకోసమని బట్టలు అవి సర్ది. బ్యాగు సారథన్నయ్యకి ఇవ్వడానికి వాళ్లింటికి వెళ్లాను. లోపల వాళ్ళ మాటలు విన్నాను."

శాంత అంటుంది "అది మా పుట్టింటి వాళ్లు పెట్టిన ఉంగరం. అయినా అంత నష్టానికి ఎలా ఇచ్చేశా రండీ" అని.

"మరేం చెయ్యనే. జేబులో డెబ్బై, ఎనభై ఉంది. కౌంటర్‌లో డబ్బు కడితేగాని జాయిన్ చేసుకోమన్నారు. పిల్లాడి పరిస్థితి చూస్తే భయమేసింది. అప్పటికే బాగా రక్తం పోయింది. భాస్కర్ వాళ్లు వచ్చేసరికి లేటు అవు తుంది. అందుకే... అయినా ముందు ఉంగరం తాకట్టు పెట్టాలనుకున్నాను. వాడు తీసుకోనన్నాడు. ఏం చెయ్యను. దగ్గర్లో అదే షాపు అంది. అందుకే అమ్మక తప్పలేదు. ఆ టైంలో నష్టం, లాభం ఏం చూస్తాం. అంత టెన్షన్‌గా ఉంటేనూ" అని సారథన్నయ్య అన్నారు.

"మన బాబు కోసం ఆయన ఎంతో నష్టపోయారు. మనం ఇస్తే అతను ఖర్చుపెట్టిన డబ్బులే ఇస్తాం. కాని అతని నష్టం..." ఏడ్చింది కమల. "ఆ క్షణంలో అతను ఆదుకోకపోతే బాబు పరిస్థితి ఏమయ్యేదో, బాబు ప్రాణాలు నిలబెట్టిన దేముడు. అతనికి అన్యాయం చెయ్యకూడదు. ఆయన అమ్మేసిన ఉంగరం ఎలాగూ రాదు. అందుకే అతనికి కొత్తది తీసుకోండి అతనికి నష్టం జరుగకూడదు" కమలకి కన్నీళ్లు ఆగడం లేదు.

"సరే అలాగే చేస్తాను" కమలలోని ఈ మార్పుని చూసి సంతోషించాను. ■